**పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (ఆం.ప్ర)**
MISSION FOR ELIMINATION OF POVERTY IN MUNICIPAL AREAS
Department of Municipal Administration & Urban Development, GoAP

నుండి
శ్రీ. పి. చిన్న తాతయ్య,
మిషన్ డైరెక్టర్,
మెప్మా, గుంటూరు.

వరకు
అన్ని జిల్లాల పథక సంచాలకులకు,
పథక అధికారి వి.యం.సి. వారికి

Letter Roc. No.:956/2012/c2/ Generic Medical Stroes, తేది. 30 .04.2018

ఆర్యా,

విషయము:- మెప్మా — జీవనోపాధుల విభాగము — అన్నా సంజీవని జనరిక్ మందుల షాపులను బలోపేతము చేయుట కొరకు - మార్గదర్శకాలు జారీ చేయుట — గురించి.

*****

పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ నందు పని చేయుచున్న పట్టణాలలో 62 అన్నా సంజీవని జనరిక్ మందుల షాపులను ఏర్పాటు చేయటం జరిగింది. వాటిని సంఘాలు, సమాఖ్యల ప్రతినిధులు నడిపించడం జరుగుతుందికానీ ఈ అన్నాసంజీవిని మందులషాపులు కొన్ని పట్టణాలలో బాగా అమ్మకాలు జరిగి లాభాలలో నడుస్తున్నాయి. కొన్ని పట్టణాలలో సరైన అమ్మకాలు లేక నష్టాలలో వున్నాయి, దీనికి కారణం జనరిక్ మందులపై సరైన అవగాహన కల్పించక పోవడం, కేంద్రాలు ఊరికి దూరంలో వుండటం, సరైనా పర్యవేక్షణ లేకపోవటం, సంఘాలు, సమాఖ్యలు మరియు సిబ్బంది బాధ్యత తీసుకోకపోవటం మొదలగునవి.

కనుక ఈ అన్నసంజీవని మందులషాపులు బలోపేతం చేయుటకు ప్రాజెక్ట్ డైరెక్టర్లు మరియు DMCs LH/TMC/ TE బాధ్యతతీసుకోని పనిచేయవలెను. **రాష్ట్రకార్యాలయమునుంచి సిబ్బంది క్షేత్రసందర్శనలో బాగంగా అన్నాసంజీవని జనరిక్ మందుల షాపులను సందర్శించినప్పుడు కొన్ని గ్యాప్స్ గమనించటం జరిగింది అవి:-**

1. అన్నాసంజీవిని మందులషాపులు నడిపిస్తున్న సంఘాలు, సమాఖ్యల వారు సరైన బాధ్యత తీసుకోకపోవడం, సరైన అవగాహన ప్రజలకు జనరిక్ మందులపై కల్పించకపోవటం.
2. కొన్ని కేంద్రాలలో అమ్మకాలు మరియు ఖర్చులు అన్ లైన్ లో అప్ డేషన్ చెయ్యక పోవడం.
3. కొన్ని కేంద్రాలలో సరైన ఫార్మాసిస్ట్ లేకపోవడం.
4. కొన్ని కేంద్రాలలో అమ్మకాల ద్వారా వచ్చిన మొత్తమును సంఘసభ్యులు ఆమోదంలేకుండా మరియు SLF/TLF సమావేశాలలో చర్చించకుండా పదాధికారులు (OBs) నిర్ణయాలు తీసుకోని లక్షల రూపాయలు అనవసర ఖర్చులు చెయ్యడం జరుగుతుంది.

5. DPMU సిబ్బంది కాని, ULB సిబ్బంది కాని ఫీల్డ్ విజిట్ కు వెళ్ళినప్పుడు అన్నా సంజీవిని జనరిక్ మందుల షాపులనుసందర్శించి రివ్యూ చెయ్యటం, మానిటర్ చెయ్యటం అనేది ఎక్కడా జరగటంలేదు.

6. ఎక్కడయితే TLF/SLF తరుపున సభ్యులు (Individuals) ఈ కేంద్రాలను నడిపిస్తున్నారో అక్కడ బాగా జరుగుచున్నాయి, ఎక్కడయితే SLF/TLF నడిపిస్తున్న కేంద్రాలలో చాల సమస్యలున్నాయి.

7. కొన్ని కేంద్రాలు కారణం లేకుండా గత ౨,3 నెలలనుంచి మూత వేసివున్నాయి, ఇలాంటి కేంద్రాలలో మందులు ఎక్కువ శాతం ఎక్స్ పెర (డేట్అయిపోవటం) అయిపోయినాయి. ఉదాహరణకు విజయనగరం పట్టణంలోని కేంద్రము, చిత్తూరు జిల్లాలోని మదనపల్లి, చిత్తూరు, పట్టణము లోని కేంద్రములు గుంటూరు జిల్లాలోని తాడేపల్లి, నెల్లూరు జిల్లాలోని వెంకటగిరి మొదలగునవి 4నెలలుగా మూతపడివున్నాయి, అందులో మందులన్ని డేట్ దాటిపోయినాయి. ఈ విషయంలో సంబంధిత TMC/TE, DMC-LH, PD కానీ ఎవ్వరు తగుచర్యలు తీసుకోలేదు (ప్రధాన కార్యాలయం నుంచి సందర్శించి చెప్పేవరకు).

8. ఎక్కడా పుస్తక నిర్వహణ అనేది సక్రమంగా జరగటంలేదు, స్టాక్ మరియు సేల్స్ మాత్రమే రిజిస్టర్ చేస్తున్నారు. లావాదేవీలు ఎక్కడా నమోదు చెయ్యటం లేదు.

9. ఎక్కువశాతం షాపులలో రోజువచ్చిన డబ్బును బ్యాంకులో జమ చెయ్యటం లేదు. మొత్తం చేతిలో నిల్వక్రింద చూపిస్తున్నారు. డైరెక్టుగా ఖర్చులు చేస్తున్నారు.

**కనుక ఈ అన్నా సంజీవని జనరిక్ మందుల షాపులను బలోపేతంచేసి లాభాలబాటలో నడిపించటానికి ప్రాజెక్ట్ డైరెక్టర్లు, DMC – LH లు, TMC/TE లు క్రింద తెలిపిన సూచనలను పాటించవలెను.**

1. అన్నా సంజీవిని మందుల షాపులను TE/TMC ప్రతిరోజు విజిట్ చేసి, అమ్మకాల వివరాలు, స్టాక్, ఆన్ లైన్ రిపోర్ట్ అప్ డేషన్ మొదలగు విషయాలను పర్యవేక్షణచేసి రిపోర్ట్ ఎప్పటికప్పుడు PDకి సబ్ మిట్ చేయవలెను.

2. అన్నా సంజీవని జనరిక్ మందుల షాపులను SLF/TLF ప్రతినిధులు వారానికి ఒకసారి విజిట్ చేసి పర్యవేక్షణ చేయాలి. దానికి ఏరకమైన రిసోర్సుఫీజులు కానీ, రవాణా ఖర్చులు కానీ ఏమితీసుకోకూడదు. వారానికి ఇద్దరు (రొటేషన్ పద్ధతిలో) చొప్పున వెళ్లి పర్యవేక్షించవలెను.

3. DMC-LH ఒక్కొక్క ULB నెలలో ౨ నుంచి 3 సార్లు విజిట్ చెయ్యాలి అని MD గారు ఆదేశాలు ఇవ్వటం జరిగింది. ఈ రకంగా విజిట్ చేసినప్పుడల్లా జనరిక్ మందుల షాపులను విజిట్ చేసి ఫార్మసిస్ట్ తో చర్చలు చేసి, అమ్మకాల వివరాలు, స్టాక్ వివరాలు, పుస్తకాలు, అన్ లైన్ రిపోర్ట్ వెరిఫికేషన్ చెయ్యాలి.

4. ప్రాజెక్ట్ డైరెక్టర్లు ULBs విజిట్ చేసినప్పుడల్లా అన్నా సంజీవని జనరిక్ మందుల షాపులను విజిట్ చేసి రిపోర్ట్ MD గారికి పంపవలెను. మరియు నెలకొకసారి జిల్లా లో ఉన్న అన్ని సెంటర్లలలో పనిచేస్తున్న ఫార్మసిస్ట్, TLF OB, TE/TMCలతో రివ్యూమీటింగ్ జరిపి Issues, gaps పై చర్చలు చెయ్యాలి.

5. జనరిక్ మందుల గురించి క్రమముగా అవగాహనా సదస్సులు నిర్వహించి ప్రజలందరికీ తెలియచెయ్యాలి. వాటి గురించి పామ్ ప్లేట్స్ , పోస్ట్ర ర్లు, తయారు చేసివాటి ద్వారా అందరికి తెలియచెయ్యాలి.

6. ప్రతి సంవత్సరము జనరిక్ మందులషాపులను ఆడిట్ చేయించాలి.

7. జనరిక్ మెడికల్ స్టోర్ కు ఒక ప్రత్యేక అకౌంట్ ఓపెన్ చెయ్యాలి. PD మరియు TLF ప్రెసిడెంట్ పేరుమీద జాయింట్ అకౌంట్ ఓపెన్ చేపించాలి. TLF సమావేశములో చర్చలు చేసి అందరి ఆమోదము తీసుకోని , PD ఆమోదముతోనే ఏవైన ఖర్చులు చెయ్యాలి. (ఇది కేవలం SLF/TLF ద్వారా నడుస్తున్న జనరిక్ మందులషాపులకు మాత్రమే)

8. ప్రతిరోజు వచ్చిన డబ్బు మొత్తమును బ్యాంకు అకౌంట్ లో డిపాజిట్ చెయ్యవలెను. బ్యాంకులో వేసిన తరువాతనే ఖర్చుల నిమిత్తం అందరి ఆమోదముతో డ్రా చెయ్యాలి.

9. SLF/TLF సమావేశాలలో అజెండాలో బాగంగా చేర్చి ప్రతినెల జనరిక్ మందుల షాపు పని తీరు గురించి చర్చించాలి.

ప్రాజెక్ట్ డైరెక్టర్లు అందరు పైన తెలిపిన మార్గదర్శకాలు అనుసరించి TE/ TMC, DMC LH సేవలను ఉపయోగించుకొని అన్ని అన్నాసంజీవిని మందులషాపులను బలోపేతం చేయుటకు తగు చర్యలు తీసుకొవలసినదిగా కోరటమైనది.

భవదీయ

మిషన్ డైరెక్టర్, 30.4.2018

మెప్మా, గుంటూరు

దిని ప్రతులు

✓ సమస్త పట్టణ సమాఖ్యలకు, సమస్త జిల్లా పథక సంచాలకులు, మెప్మా గార్లకు, VMC పిఓ గారికి మరియు GVMC, VMC కమిషనర్ గార్లకు తగు చర్యనిమిత్తం.